GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

T MEDIA

టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

కా॥ మాటూరు రాంచంద్రరావు గారి
సంస్మరణ సభ ప్రత్యేక అనుబంధం

2024 మార్చి 01, శుక్రవారం   పేజీలు 4



# అస్తమించిన సూర్యుడు

## సంస్మరణ సభ

### అవిశ్రాంత పోరాట యోధులు
### కామ్రేడ్ మాటూరు రాంచంద్ర రావు

**టి మీడియా, ఖమ్మం బ్యూరో :**
సిపిఎం సీనియర్ నాయకులు మాటూరు రాం చంద్రరావు (76)ఈ నెల.....బుధవారం ఖమ్మం శ్రీనివాసనగర్ లోని స్వగృహం లో మరణించారు. ఆయనకు భార్య, ఇద్దరు కూతుళ్ల అల్లుళ్ళు, మనవలు, మనువరాళ్లు ఉన్నారు. సోదరుడు మాటూరు లక్ష్మి నారాయణ, మాజీ కౌన్సిలర్, సుడా మాజీ డైరెక్టరు. ఉదయం సీపిఎం నేత డాక్టర్ సుబ్బారావు తల్లి మరణ వార్త తెలుసుకుని అక్కడికి వెళ్లి ఆమెకు నివాళులు అర్పించారు. అక్కడ అందరితో కలుపుగోలుగా మాట్లాడారు.. రాం చంద్రరావు ఆరోగ్యం గురించి పలువురు అడుగగా నేను వెల్ గా ఉన్నా.. అంటూ నవ్వుతూ సమాధానం ఇచ్చిన ఆయన ఇంటికీ వచ్చిన కొద్దిసేపటికి తుదిశ్వాశ విడిచారు. ఇంతలోనే విషాధ వార్త విన్న అనేక మంది ఖమ్మం లోని మాటూరు స్వగృహం కు చేరుకుని కన్నీటి పర్వంతం అయ్యారు. కామ్రేడ్ ఎం. సుబ్బారావు తదితరులు తమతో ఉన్న అనుబంధం తలుచుకుని ఇతరులతో బాధ పంచుకొన్నారు.

విషయం తెలుసుకొని పలువురు మృతదేహం సందర్శించి నివాళులు అర్పించారు. అమరులు ఖమ్మం మాజీ ఎమ్మెల్యే, సిపిఎం సీనియర్ నేత మంచికంటి రాం కిషన్ రావుకు స్వయానా మేనల్లుడు అయిన రాంచంద్రరావు ఆయన స్ఫూర్తితో కమ్యూనిస్ట్ ఉద్యమంలోకి వచ్చారు. మధిర మండలం మాటూరు పేటలో పుట్టిన ఆయన, కృష్ణ జిల్లా నందిగామ లోని తన పెద్దనాన్న డాక్టర్ సుంకర సుబ్బారావు వద్ద ఉండి ప్రాథమిక విద్యను అభ్యసించారు. అప్పటికే మాటూరు కుటుంబానికి కమ్యూనిస్టు పార్టీతో అనుబంధం ఉంది. దీనితో రాం చంద్రరావు సిపిఎం విధానం వైపు విద్యార్థి దశ లోనే ఆకర్షించబడ్డారు. తన తో పాటు తన తో కల్సి చదువు కొన్న మిత్రులను కూడా సిపిఎం వైపు మరలే విధంగా కృషి చేశారు. చిన్న నాడే అభ్యుదయ భావాలు వంట పట్టించుకుని తుది శ్వాస విడిచే వరకు వామపక్ష విధానం కొనసాగించారు. సనాతన సాంప్రదాయం కుటుంబం అయినా కమ్యూనిస్ట్ విధానం కొనసాగింపుకు సాంప్రదాయం అడ్డు కాదు అని నిరూపించిన వ్యక్తి రాంచంద్రరావు. ఉద్యమ కేంద్రంగా ఉన్న తన ఇంటిలో ఆయన తల్లి నిత్యం చేసే అధ్యాత్మిక కార్యక్రమాలను గౌరవించేవారు. తన పనులు ముగించుకుని ఇంటికి వచ్చిన కమ్యూనిస్టు శ్రేణులకు ఏ రకమైన వివక్ష లేని గౌరవం, ఆప్యాయతలను అనసూర్యమ్మ అందించేవారు. ఆమే కాదు రాం చంద్రరావు భార్య, పిల్లలు, అల్లుళ్ళు, మనవళ్లు, మనవారాలు అందరూ ఆధ్యాత్మిక సాంప్రదాయం, కమ్యూనిస్ట్ విధానాన్ని నేటికీ కోనసాగించడం వెనుక రాం చంద్రరావు కృషియే కారణం.

ఆయన ఆర్థిక స్థితిమంతుడు కాదు. ప్రజా ప్రతినిధిగా చేయలేదు. పాలక పార్టీల పల్లకి మోయలేదు. పాలకుల బంధువు కాదు. గడిచిన 60 ఏళ్లలో కేంద్ర, రాష్ట్ర పాలకులకు పరమ శత్రువు. తుది శ్వాస విడిచే వరకూ అదే పంథా. పదేళ్లు ఎమ్మెల్యే గా ఉన్న మంచికంటి రాం కిషన్ రావుతో, దగ్గర బంధువులు, మూడు సార్లు ఎమ్మెల్యే గా పని చేసిన కె.ఎల్. నర్సింహారావు, 35 ఏళ్లు ఖమ్మం మున్సిపల్ ను ఏలిన చిర్రావూరి లక్ష్మినరసయ్య, అప్పటి సీపీఎం శాసనసభ పక్షనేత బోడెపూడి వెంకటేశ్వరావు, మాజీ రాజ్యసభ సభ్యులు డాక్టర్ వై ఆర్ కె, పి మధులతో అత్యంత సన్నిహితం ఉంది.

ఆయన మాత్రం ఆ పలుకుబడి పరిచయాలు ప్రజా సమస్యల పరిష్కారానికి, ప్రజా ఉద్యమాలు నిర్మాణానికి మాత్రమే వినియోగించారు. ఎక్కువ మంది రాజకీయా (రాజ్యధికార పోరాటం ) ల్లోకి వస్తున్న నేటి కాలంలో అయినా రాజకీయ పోరాటం మాత్రం వామపక్ష పార్టీ ముఖ్యంగా సిపిఎం ను అధికారం లోకి తీసుకొని వచ్చేందుకు మాత్రమే సాగింది. ఆయనే సిపిఎం సీనియర్ నాయకులు మాటూరు రాం చంద్రరావు. మార్చి 1న ఖమ్మం లో ఆయన సంస్మరణ సభ జరుగనుంది.

మిగతా 2లో




మొదటి పేజీ తరువాయి...

# అస్తమించిన సూర్యుడు

పార్టీ పిలుపు మేరకు మాటూరు కుటుంబం, మధిర మండలం మాటూరు పేట నుండి ఖమ్మం వచ్చి స్థిర పడ్డారు. 1964లో సిపిఎం సానుభూతి పరుడుగా ఉన్న ఆయన 1965 పార్టీ సభ్యులు అయ్యారు. అప్పటికే ఆయన తండ్రి నాగ భూషణ రావు ఖమ్మం జిల్లా పార్టీ కార్యాలయ కార్యదర్శి గా ఉన్నారు. స్టూడెంట్ ఫెడరేషన్ (ఎస్ ఎఫ్ )వ్యవస్థాపక నాయకులుగా, అటు తరువాత ఎస్ఎఫ్ఐ గా రూపాంతరం లోను వ్యవస్థాపక నాయకులు గా ఉంటూ 1973లో సిపిఎం పూర్తి కాలం కార్యకర్త అయ్యారు. అనేక ఉద్యమాలకు నేత్రుత్వం వహించారు. 1976 ఏమర్జెన్సీ కాలంలో అంతకు ముందు, తరువాత, జైలు జీవితం గడిపారు. ఏమర్జెన్సీ కాలంలో పార్టీ ఆదేశాల మేరకు కేంద్రం, రాష్ట్ర నాయకత్వం కు కొరియర్ గా పని చేసారు. రహస్య జీవితం గడిపారు. తన నివాసం ఉద్యమ కేంద్రంగా మార్చారు. సనాతన సాంప్రదాయ కుటుంబంలో పుట్టినా తుది శ్వాశ వరకు సిపిఎం విధానం కొనసాగించారు. ఖమ్మం జిల్లా సిఐటియు ప్రధాన కార్యదర్శిగా పనిచేసి ఎన్నో ఉద్యమాలకు నేత్రుత్వం వహించారు. సిఐటియు విస్తరణ, నిర్మాణంలో కీలక పాత్ర వహించారు. ఎంతో మందిని నాయకులుగా తయారు చేసారు. నేడు ఉన్నత స్థాయిలో ఉన్న ప్రజాప్రతి నిధులు, మాజీలు, వ్యాపార వేత్తలు, పారిశ్రామిక వేత్తలు, ఉద్యమాల నేతలు అనేక మంది ఉమ్మడి తెలుగు రాస్ట్రాల కు చెందిన వారు కామ్రేడ్ మాటూరు రాం చంద్రరావు శిష్యులు గా ఉన్నారు.

## మాటూరుతో నా జ్ఞాపకాలు

(నెల్లూరి నరసింహరావు- నలమోతు ఆషారాణి)



**టి మీడియా, ఖమ్మం :**

అది 1970-75 మధ్య కాలం. నేను ఇంటర్, డిగ్రీ చదివిన కాలం. భూస్వామ్య నేపథ్యంతో నేను కాంగ్రెస్ పార్టీ కి చెందిన విద్యార్థి సంఘంలో క్రియాశీలంగా ఉన్నకాలం. ఆరోజుల్లో వామపక్ష విద్యార్ధి నాయకులతో నేను తరచూ వాదిస్తుండేవాడిని. చాలా మందికి అధ్యయనం పెద్దగా లేదనే ఫీలింగ్ నాకుండేది. అయితే ఒకేఒక వ్యక్తి నాతో ఓపిగ్గా అనేక విషయాలను చెబుతుండేవాడు. నా వాదనలు ఎలా సరైనవి కావో వివిధ గ్రంథాలను ఉటంకిస్తూ చెప్పేవాడు. నేను కూడా ఆయా విషయాల గురించి చదువుతుండేవాడిని. మెల్లమెల్లగా నా అవగాహనలో మార్పురావటం మొదలయింది. 1975 జూన్ లో ఎమర్జెన్సీ విధించేనాటికి నేను ఎస్ ఎఫ్ ఐ లో చేరకుండానే ఏకంగా సిపిఎం లోకి మారాను(చాలామంది నేను జేన్ టి యు లో చేరాక కమ్యూనిస్ట్ నయ్యానని అనుకుంటారు). అదే పార్టీలో ఇంకా కొనసాగుతున్నా. అలా కామ్రేడ్ మాటూరి రాంచందర్ రావు నా జీవితం దిశ, గమ్యం తిరుగులేనివిధంగా మారటంలో తొలి ప్రేరకుడు అయ్యాడు. కామ్రేడ్ రాంచందర్ రావు నేడు మన మధ్యలో లేకపోయినా నాలాంటి వాళ్ళలో ఆయన నింపిన స్ఫూర్తి ఎల్లవేళలా సజీవంగా ఉంటుంది. ఈ విషాద సమయంలో కామ్రేడ్ మాటూరికి నా వినమ్ర అశ్రునివాళి..

## విప్లవ జోహార్లు కామ్రేడ్



**టి మీడియా, ఖమ్మం :**

మీరంటే చాలా గౌరవం.. మీతో మాట్లాడుతుంటే ఒక మంచి పుస్తకం చదివిన ఫీలింగ్.. నాకు తెలియని పదాలు వుంటే వాటిని మీ ద్వార తెలుసుకునేదాన్ని... మంచి స్నేహశీలి మీరు..యస్ యఫ్ ఐ ఉద్యమ పునాది మీరు.. కార్మికవర్గంలో సుదీర్ఘంగా పనిచేసిన ఘనత మీది.. ఈరోజు నిస్తేజంగా పడుకొని వున్న మిమ్మల్ని చూస్తుంటే చెప్పరాని బాధ కలిగింది.. మీతో కలిసి కూర్చున్న జ్ఞాపకాలు నన్ను నా మనసును కలచివేసాయి.. వినమ్ర నివాళులు మా మాటురు అంకుల్ కి...

-శ్రీదేవి గుంటుపల్లి

# అశ్రునయనాలతో సాగిన మాటూరు అంతిమ యాత్ర

* ఎర్ర జెండా కప్పి వామపక్ష నేతలు నివాళులు
* రాజకీయ రహితంగా తరలి వచ్చిన అభిమానులు



**టి మీడియా, ఖమ్మం :** సిపిఎం సినీయర్ నాయకులు, ఖమ్మం కార్మిక ఉద్యమ నేత మాటూరి రాం చంద్రరావు అంత్యక్రియలు గురువారం నగరం లోని హిందూ స్మశానం లో ముగిసాయి. ఆయన సోదరుడు మాటూరి లక్ష్మి నారాయణ చితికి నిప్పు అంటించారు. ఉదయం రాంచంద్ర రావు స్వగృహం పలువురు రాజకీయ రహితముగా తరలి వచ్చి నివాళులు ఆర్పించారు. కుటుంబ సభ్యులు ను పరామర్శించారు. సిపిఎం, సిపిఐ కి చెందిన నేతలు మృత దేహం పై ఎర్ర జెండా కప్పి నివాళులు అర్పించారు. మధ్యాన్నం అంతిమ యాత్ర సాగింది.

**పలువురు నివాళులు :**

నివాళులు అర్పించిన వారిలో కాంగ్రెస్ నాయకులు జొన్నల గడ్డ రవి కుమార్,సిపిఎం నాయకులు ఎం. సుబ్బారావు, కె నర్సయ్య,వజినే పల్లి శ్రీని వాసరావు, జబ్బార్, కొదాటి గిరి, సిఐటియు జిల్లా కార్యదర్శి కళ్యానం వెకటేశ్వర రావు, భూక్యా శ్రీను, గట్టు రమాదేవి రాయల వెంకటేశ్వర్లు, ఐలుజాతీయ నాయకులు కొల్లి సత్యనారాయణ, రాష్ట్ర నాయకులు ఏడు నూతల శ్రీనివాస రావు, వంజాకుల లక్ష్మి నారాయణ,మున్సిపల్ మేయర్ పునుకోల్లు నీరజ, కౌన్సిల్ లో బిఆర్ఎస్ నేత కర్నాటి కృష్ణ, సుడా మాజీ చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పిఏ కిరణ్ తదితరులు ఉన్నారు.

**సిపిఐ నేత లు నివాళులు :** సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, సింగు నరసింహ రావు, సి హెచ్ సీత మహాలక్ష్మి, తదితరులు మృత దేహం పై ఎర్ర జండా కప్పి నివాళులు అర్పించారు.

**సిపిఐఎంఎల్ నాయకులు నివాలి :** సిపిఐఎంఎల్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు, జి రామయ్య, బోగా గిరి తదితరులు నివాళులు అర్పించారు.

# మాటూరు కు పలువురు నివాళులు





**టి మీడియా, ఖమ్మం :** సిపిఎం సీనియర్ నాయకులు మాటూరు రాం చంద్రరావు మృతదేహం సందర్శించి పలువురు నివాళులు అర్పించారు. ఈ మేరకు సిపిఎం రాష్ట్ర నాయకులు ఎర్ర శ్రీకాంత్, ఎం. సుబ్బారావు, బుగ్గవీటి సరళ, బండి రమేష్, సిఐటీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు విష్ణు, కళ్యాణం వెంకటేశ్వర రావు, మున్సిపల్ మాజీ చైర్మన్ షమినా, మైనార్టీ నాయకులు ఎం ఎ ఖయ్యుమ్, ఎస్. కె బాబు, ఎఐటిసి నాయకులు శింగు నరసింహారావు, తాటి వెంకటేశ్వర్లు, తాటి నిర్మల, ఐద్వా నాయకులు ఎం. లక్ష్మి, కార్పొరేటర్ లు ధనాల రాధ, వడ్డెలి లెనిన్ చౌదరి, సిపిఎం నాయకులు నవీన్ రెడ్డి, మోటమర్రి జగన్ మోహన్ రావు, భారతి, గోపి, రాంచందర్ రావు,మర్రి బాబురావు, లక్ష్మి నర్సయ్య, విప్లవ కుమార్, కాంగ్రెస్ నాయకులు వనం నరసింగ రావు, బ్రాహ్మణ సంఘం నాయకులు వి.ఎల్. నరసింహ రావు, రావులపాటి శ్రీనివాసరావు, కోసురు ప్రసాద్, సురవజ్జుల వాసు తదిత రులు ఉన్నారు.

# మాటూరు గారి జ్ఞాపకాలు


**టి మీడియా, ఖమ్మం :** టెలికాం డిపార్ట్మెంట్ లో మన యూనియన్ కామ్రేడ్ మాటూరి రామచందర్ రావు గారికి ఉన్న అనుబంధం మాటల్లో చెప్పలేనిది. వామ పక్ష భావజాలాన్ని,ఉద్యోగులలో వ్యాపింప చేయడానికి , నాయకత్వాన్ని, కార్యకర్తలను, చైతన్య పరచడానికి, పోరాటాల నిర్మాణానికి, కామ్రేడ్ మాటూరి గారి కృషి చాలా గొప్పది. ఇప్పటికీ బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయిస్ యూనియన్ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఇంత బలం గా ఉంది అంటే వారి పర్యవేక్షణ లో 20సంవత్సరాలు యూనియన్ ఉండడమే. సమస్యల పరిష్కారం, సంక్షోబ సమయాలలో వారు ఎప్పటి కప్పుడు సలహాలు, సూచనలు ఇస్తూ ముందుకు నడిపించారు. నాయకత్వానికి, రాజకీయ చైతన్యం అవసరమని, దాని ద్వారా నిర్మాణం పటిష్ఠం గా ఉంటుంది అని రాజకీయ శిక్షణా తరగతులు నిర్వహించారు. పాత మన సిపిఎం కార్యాలయం లోని సిఐటియు గది లో సాయంకాలం వారితో జరిపిన చర్చలు, నేర్చుకున్న విషయాలు యూనియన్ నడిపించడానికి, ఏంతో ఉపయోగ పడుతున్నాయి. మాటురి గారి తో నాకు ప్రత్యేకమైన అనుబందం ఉండేది, వారు క్లాస్ లు బోధించడానికి, ఇతర ప్రాంతాలకు వెళ్ళవలసి వస్తే నన్ను పిలిచి నీ స్కూటర్ పై వెళ్దాం రా అని తీసుకెళ్లే వారు. మా బిఎస్ఎన్ఎల్ మేనేజ్మెంట్, మన 7గురు ముఖ్య నాయకులు, నన్ను, కామ్రేడ్ జి. సాంబశివ రావు తో సహా ఖమ్మం నుండీ దూర ప్రాంతాలకు అక్రమంగా బదిలీ చేసినప్పుడు, వాటి నిలుపుదలకు నేను మాటురీ గారు ఢిల్లీ వెళ్ళి పిడి ప్రింటింగ్ ప్రెస్ లో 5రోజులు ఉన్నాం, బయట హోటల్ లో ఉందామ సార్ అంటే ఎందుకు చారీ,డబ్బులు దండగ అన్నారు అది వారి నిరాడంబరత, ఆ క్రమం లొ మన కేంద్ర నాయకత్వాన్ని అందరిని కలిశాం, కామ్రేడ్ బసుదేవ్ ఆచార్య ఫ్లోర్ లీడర్ ద్వారా బదిలీల నిలుపుదలకు ప్రయత్నం చేశాం. వారితో గడిపిన ఆ రోజులు ఎన్నో జ్ఞాపకాలు, అనుభవాలు పాఠాలు నేర్పాయి.ఆ సందర్భం గా వారు చెప్పిన మాటలు సంక్షోబం లో జీవితాన్ని చురుకు గా ఎలకొనసాగించాలో నేర్పాయి. “సమస్యలు జీవితంలో ఒక భాగం, సమస్యను చూసి భయపడితే ముందుకు పోలేము, ముందు సమస్యను స్తిరీకరించుకొని,పరిష్కారం నువ్వే ఆలోచించుకుంటే, ముందుకు పోతావు, లేకుంటే అక్కడే ఆగిపోతావు”ఇవి అక్షర సత్యాలు. ముఖం పై వీడని చిరునవ్వు,ఆత్మీయ పలకరింపు, నిగర్వి ఎంతటి సమస్యకైనా, అలవోకగా పరిష్కరించే నేర్పరితనం, ముక్కు సూటిగా నిర్మొహమాటంగా మాట్లాడే స్వభావం, కలిగిన మంచి మనిషి కార్మిక పక్షపాతి, ఎర్ర జండా ముద్దు బిడ్డ, మన మాటూరీ గారి మరణం కార్మిక వర్గానికి తీరని లోటు, ఎవరికయినా తప్పనిది మరణం, వారు చెప్పినట్టు నిజాన్ని జీర్ణించుకొనీ, మనమంతా ఆయన ఆశయ సాధనలో ఎర్రజండా తో పయనం కొనసాగించవలసిందే. జోహార్లు కామ్రేడ్ మాటూరి రామచందర్ రావు గారు.





**మరింగంటి తిరుమలాచార్యులు**

(రాష్ట్ర ఉపాధ్యక్షులు బీఎస్ఎన్ఎల్ ఎంప్లాయిస్ యూనియన్ తెలంగాణ



# కామ్రేడ్ మాటూరు రామచంద్రరావు గారి ఫోటో ఎగ్జిబిషన్


















## అశ్రునివాళి



మీరు మా నుండి దూరమైననూ
మీ జ్ఞాపకాలు మరువలేకున్నాం.
దివికేగిన మీ పవిత్రాత్మకు
శాంతి చేకూరాలని
భగవంతున్ని ప్రార్థిస్తూ...
మీ జ్ఞాపకాలతో....

కా॥ మాటూరు రామచంద్రరావు గారు
సీపీఎం సీనియర్ నాయకులు, ఖమ్మం.
జననం : 05-01-1947 మరణం : 21-02-2024

**కోదాటి గిరి**

## విప్లవ జోహార్లు



మీరు మా నుండి దూరమైననూ మీ జ్ఞాపకాలు మరువలేకున్నాం.
దివికేగిన మీ పవిత్రాత్మకు శాంతి చేకూరాలని
భగవంతున్ని ప్రార్థిస్తూ... మీ జ్ఞాపకాలతో....

కా॥ మాటూరు రామచంద్రరావు గారు
సీపీఎం సీనియర్ నాయకులు, ఖమ్మం.
జననం : 05-01-1947
మరణం : 21-02-2024

**గుత్తా సాంబశివరావు**
సర్కిల్ కార్యదర్శి,
BSNL ఎంప్లాయీస్ యూనియన్,
తెలంగాణ సర్కిల్

**మరింగంటి తిరుమలాచార్యులు**
అధ్యక్షులు,
BSNL క్యాసువల్ కాంట్రాక్టు వర్కర్స్ ఫెడరేషన్ , తెలంగాణ సర్కిల్

**BSNL EU, AIBDPA & CCWF**
ఖమ్మం జిల్లా

## రెడ్ సెల్యూట్



కా॥ మాటూరు రామచంద్రరావు గారు
సీపీఎం సీనియర్ నాయకులు, ఖమ్మం.
జననం : 05-01-1947 మరణం : 21-02-2024

అవిశ్రాంత పోరాటయోధులు,కార్మికనేత
కా॥ మాటూరు రామచంద్రరావు గారికి అశ్రునయనాలతో...

**CITU**
**ఖమ్మం జిల్లా కమిటి**

# నిరంతర శ్రామికుడు, మార్గదర్శి

## కామ్రేడ్ మాటూరు రామచంద్రరావు



**టి మీడియా, ఖమ్మం :** కామ్రేడ్ మాటూరు రామచంద్రరావు 2024 ఫిబ్రవరి 22 బుధవారం ఖమ్మం తన స్వగృహంలో ఆకస్మికంగా మృతి చెందారు. అదే రోజు ఉదయం 11 గంటల వరకు డాక్టర్ పిల్లమరి సుబ్బారావు మాతృమూర్తి మరణించిన సందర్భంగా అనేక మంది మిత్రులతో గడిపారు. యోగక్షేమాలు, అనుభవాలు, జ్ఞాపకాలు ముచ్చటించుకున్నారు. మధ్యాహ్నం 3 గంటల సమయంలో ఆకస్మికంగా రామచంద్రరావు తుదిశ్వాశ విడిచారు. కామ్రేడ్ రామచంద్రరావు మరణం బాధాకరం. వారి మరణంతో నాతోపాటు అనేక మంది మంచి మిత్రున్ని కోల్పోయారు. (శ్రామిక వర్గం (శేయోభిలాషిని కోల్పోయింది. వారికి విప్లవ జోహార్లు. కుటుంబానికి సానుభూతిని తెలుపుతున్నాను. వారిది ఉద్యమ నేపథ్యం గల కుటుంబం, వారి తండ్రి నాగభూషణరావు గారు తెలంగాణ సాయుధపోరాటంలో పాల్గొన్నారు. కొంత కాలం విశాలాంధ్ర పత్రికలో, తరువాత సి.పి.ఎం జిల్లా పార్టీ కార్యాలయ కార్యదర్శిగా పనిచేశారు. వారి సోదరుడు లక్ష్మీనారాయణ పూర్తికాలం కార్యకర్తగా, ఖమ్మం మున్సిపల్ కౌన్సిలర్‌గా సేవలందించారు. కామ్రేడ్ రామచంద్రరావుతో నాకు ఐదు దశాబ్దాల ఉద్యమ అనుబంధం ఉంది. 1975 జూన్ 1వ తేదీన ప్రజా తంత్ర యువజన సంఘం డి.వై.ఎఫ్ భద్రాచలం డివిజన్ సదస్సు చర్లలో జరిగింది. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా కామ్రేడ్ ఎ.పి. విఠల్‌తో పాటు ఖమ్మం జిల్లా కేంద్రం నుండి ఎస్.ఎఫ్.ఐ. జిల్లా కార్యదర్శిగా కామ్రేడ్ మాటూరి రామచంద్రరావు హాజరయ్యారు. అదే మా తొలిపరిచయం. అదే నెల ⸢ర5వ తేదీన దేశంలో అత్యవసర పరిస్థితి విధించబడింది. కామ్రేడ్ రామచంద్రరావు ఖమ్మం జిల్లాలో ఎస్.ఎఫ్.ఐ, డి.వై. ఎఫ్, వ్యవస్థాపక జిల్లా నాయకునిగా ఉన్నాడు. జిల్లాలో ఉద్యమ విస్తరణకు కృషి చేశారు. 1978 నుంచి సి.పి.ఎం. పూర్తికాలం కార్యకర్తగా తన జీవితాన్ని తను నమ్మిన విప్లవ ఉద్యమానికి అంకితం చేశారు. 1980 తరువాత సి.ఐ.టి.యు. బాధ్యతల్లోకి వెళ్ళారు. ఆయన నిరంతరం అధ్యయనశీలి. వారి ఇళ్ళు ఉద్యమ కేంద్రంగా ఉండేది. విద్యార్థి, యువజన, కార్మిక రంగాలలో అనేక మంది కార్యకర్తలను తయారు చేశారు. అందరికీ ఆదర్శంగా ఉన్నారు. తాను జిల్లా నాయకునిగా క్రింది నుండి అభివృద్ధి చేందేవారికి చేయి అందిస్తూ , పై స్థాయికి వెళ్ళేవారిని ప్రోత్సహించేవారు. ఇది వారి అంతగొప్ప మనస్సు. 1978లో నేను భద్రాచలం డివిజన్ యువజన సంఘం కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టాను. ఆనాడు యువజన సంఘం విస్తరణ,క్యాం పెయిన్లలో జిల్లా కేంద్రం నుండి కామ్రేడ్ రామచంద్రరావు నాతో కలిసి వారం రోజులుపాటు నియోజకవర్గం అంతటా పర్యటించారు. ఎక్కడ రాత్రి మఖాం ఉన్నా తను దుస్తులు తానేఉతికి ఆరేసుకునేవారు. ఆనాటి యువజన సంఘం విస్తరణకు ప్రధానంగా రాత్రి పాఠశాలలు, మంచినీటి బావుల పూడికలు తీయడం, మూఢవిశ్వాసాలకు వ్యతిరేకంగా ప్రచారం. ఆటలపోటీలు , (గ్రంథాలయాలు, అభ్యుదయ సాహిత్యం అమ్మడం, చదివించడం చేసేవారు. తొలుత యువజన సంఘం, తరువాత సి.పి.ఎం. జిల్లా కమిటీలలో కలిసి పనిచేశాము. ఆనాటి నుండి ఈ నాటి వరకు మా ఆత్మీయ అనుబంధం అలానే ఉన్నది. 1996లో నేను భద్రాచలం డివిజన్ ఉద్యమం నుండి రిలీవ్ అయి ఖమ్మం జిల్లా కేంద్రానికి వచ్చాను. నేను వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా బాధ్యతలు అనుకొని వచ్చాను.

అదే సమయంలో కామ్రేడ్ కె.నర్సయ్య ఖమ్మం డివిజన్ నుండి రిలీవ్ అయి జిల్లా కేంద్రానికి వచ్చారు. తను వ్యవసాయ కార్మిక సంఘం తప్ప ఇతర రంగాలు కుదరదని చెప్పారు. దీంతో కేడర్ సర్దుబాటు సమస్యవచ్చింది. ట్రేడ్‌యూనియన్ రంగం చూడాలని నన్ను కోరారు. అప్పటికే జిల్లా కేంద్రంలో కామ్రేడ్ మాటూరి రామచంద్రరావు, ఎం. సాయిబాబు ఉన్నారు. రామచంద్రరావుగారితో నాకు ఉన్న అనుబంధం రీత్యా నన్ను ట్రేడ్‌యూనియన్ రంగం బాధ్యత తీసుకో ఫర్వాలేదు. నీతో నేను ఉన్నాను అని బరోసా ఇచ్చారు. వారి బరోసాతోనే నేను ఆనాడు ట్రేడ్ యూనియన్ రంగంలో బాధ్యతలు తీసుకున్నాను. 4 మహాసభలలో అధ్యక్ష కార్యదర్శులుగా నేను, సాయిబాబు రెండేసి పర్యాయాలు బాధ్యతల్లోకి వచ్చాము. ఆ సందర్భంగా సీనియర్‌గా ఉన్నరామచంద్రరావుగారిని ప్రధాన బాధ్యతలు తీసుకోమని అడిగితే మీరు చేయండి నేను సహకరిస్తాను అని అలానే సహకరించారు. కార్మిక చట్టాలు, సమస్యలు నిరంతరం అధ్యయనం చేసేవారు. ఖమ్మం పట్టణంలో జిల్లాలో కార్మిక సంఘాల అభివృద్ధికి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేశారు. ఈ కాలంలో అనేక నిర్భందాలు ఎదుర్కొన్నారు. అనేక పర్యాయాలు జైల్‌కు వెళ్ళారు. ఒక సందర్భంలో పోలీసులు చర్మం చిట్లేలా కొట్టారు. ఇంత కొట్టినా మొత్తుకోవడం లేదంటని అడిగితే మొత్తుకుంటే నొప్పి తగ్గుతుందాని ప్రశ్నించారు. అంతటి దృఢ చిత్తం వారి సొంతం. 1981, ఆతరువాత ఉభయ కమ్యూనిస్టుపార్టీలు జిల్లాలో చారిత్రక విజయాలు సాధించాయి. ఖమ్మం జిల్లా కమ్యూనిస్టు ఖిల్లాగా బాసిల్లింది. అలాంటి విజయాలలో వారు భాగస్వాములు. ⸢2008లో సి.పి.ఎం తో విభేదాల వలన అనేక మందిని ఆ పార్టీని వీడాము. కొందరు వేరువేరు దారులు అనుసరించారు. నేను మరికొందరు భారతకమ్యూనిస్టుపార్టీలో చేరి వివిధ బాధ్యతల్లో కొనసాగటాన్ని మంచి నిర్ణయంగా ఆయన హర్షించారు. మా స్నేహం అలాగే కొనసాగింది. కారణాలు ఏమైనా 2010 నుంచి వారి ఉద్యమ బాధ్యతల్లో లేరు. కుటుంబ బాధ్యతలు చూసుకుంటూ ప్రజాస్వామిక ఉద్యమాలు, కార్యక్రమాలలో కలిసివచ్చేవారు. మార్క్సిజం, కమ్యూనిస్టు సిద్ధాంతం పట్ల అచంచల విశ్వాసం కలిగి ఉన్నారు. సోషల్ మీడియాలో చురుకుగా ఉంటూ కమ్యూనిస్టు ఉద్యమం పై జరిగే దాడులను ఖండించే వారు. తెలంగాణ పోరాటయోధులు కామ్రేడ్ మంచికంటి రామకిషన్‌రావుగారికి స్వయనా మేనల్లుడు. సుదీర్ఘకాలం ఖమ్మం మున్సిపల్ ఛైర్మన్‌గా పనిచేసిన కామ్రేడ్ చిర్రావూరి గారికి దగ్గర బంధుత్వం ఉంది. ఏనాడు ఏ పదవుల కోసం వెంపర్లు అడలేదు. 6 దశాబ్దాలు ఉద్యమ ప్రయాణంలో నీతిగా, నిజాయతిగా నిడారంబరంగా నిస్వార్థంగా జీవించిన ధన్యజీవి కామ్రేడ్ మూటూరి రామచంద్రరావు వారు ఇంతకాలం ఉద్మమంలో కొనసాగడానికి వారి సతీమణి శ్రీమతి అమృతవల్లి (ప్రభుత్వటీచర్) సహకారం గొప్ప విషయం. వారికి ప్రవంతి, శిల్పా ఇద్దరు అమ్మాయిల వివాహాలు జరిగాయి.

... **శింగు నర్సింహారావు**



**పల్లవి :** ఎర్రజెండా నేనెత్తుకుంటానమ్మ
ఎరుపు పాటనే పాడుకుంటానమ్మా
ఈ జెండాకి అమరవీరులే ప్రాణదాతలు
నా పాటకి చెమటచుక్కలే అక్షరాలు
పేదోళ్ల కన్నీళ్లను తుడిచేటి

**అనుపల్లవి :** ఎర్రజెండా నేనెత్తుకుంటానమ్మా
ప్రాణమున్నంత వరకు నా భుజాలపైన
ఎర్రజెండా నే హత్తుకుంటానమ్మా
ప్రాణమే విడిచాక నా గుండెలపైన

**చరణం :** భగభగ మండే సూర్యుడి రంగును
నీలోన ఒంపుకున్నావు
కణకణమనే యువతలోని శక్తినంతా
నీలోన నింపుకున్నావు
కార్మికుల కర్షకుల కష్టాలకు
కారకులు ఎవరెవరో చెప్పావులే
చెమటోడ్చే పని లేని పెట్టుబడులకు
లాభాలు ఎంతెంతో చూశాములే
మిగులు శక్తి దక్కేవరకు పోరాడమన్నవులే..

ఎర్రజెండా నేనెత్తుకుంటానమ్మా
ప్రాణమున్నంత వరకు నా భుజాలపైన
ఎర్రజెండా నే హత్తుకుంటానమ్మా
ప్రాణమే విడిచాక నా గుండెలపైన..

**చరణం :** దున్నేటోనికే భూములు దక్కాలని
నినదించి పోరుసల్పావు
పెత్తందారుల ఆటలు కట్టాలంటే
శ్రామిక రాజ్యం రావాలన్నావు
దేనినైనా ఎదురించే పౌరుషాన్ని
నిన్ను చూసి నిన్ను చూసి
నేర్చుకున్నములే
హక్కులకై పోరాడే కర్తవ్యాన్ని
నెత్తురు ధారలైనా మరువబోములే..
వదలబోము వదలబోము ఓ ఎర్రని
ధృవతార

ఎర్రజెండా నేనెత్తుకుంటానమ్మా
ప్రాణమున్నంత వరకు నా
భుజాలపైన
ఎర్రజెండా నే హత్తుకుంటానమ్మా
ప్రాణమే విడిచాక నా గుండెలపైన..

**చరణం :** సామ్రాజ్యవాదం అంతమయ్యే వరకు
రణరంగాన్ని ఆపబోములే
దోపిడీ శక్తులు చెమటకు పట్టం కట్టే వరకు
నా పోరుకు అలసట లేదులే
శ్రమశక్తిని గౌరవాన్ని సంకల్పాన్ని
నరనరాన నింపుకున్న నీ త్యాగాల్ని
చెరిపేసే శక్తేలేదు ఎప్పటికైనా
కడదాక మదిలోన నీ రూపాన్ని
సమభావాన్ని చాటాలన్నావు..సమసమాజం కోసం..

ఎర్రజెండా నేనెత్తుకుంటానమ్మా
ప్రాణమున్నంత వరకు నా భుజాలపైన
ఎర్రజెండా నే హత్తుకుంటానమ్మా
ప్రాణమే విడిచాక నా గుండెలపైన..

**నామ పురుషోత్తం (సీనియర్ జర్నలిస్ట్ )**

